పార్టీ కార్యకర్తలతో కలిసి సమ్మేళ నానికి బయలుదేరుతున్న జిల్లా కో-కన్వీనర్ రమేశ్

ప్లీనరీ మహా సమ్మేళ నానికి తరలిన నాయకులు

ఆమనగల్లు, నవంబర్ 3: రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఆదిబట్లలో నిర్వహించిన ధర్మ సమాజ్ పార్టీ మొదటి ప్లీనరీ మహా సమ్మేళన కార్యక్రమానికి జిల్లా కో-కన్వీనర్, కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి వంశేశ్వరం రమేశ్‌మహారాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా మొదటగా మండల పరిషత్ ఆవరణలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మహా సమ్మేళనానికి బయలుదేరారు. కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు వస్పుల బలరాం, శ్రీకాంత్, ప్రవీణ్, యాదగిరి, మహేశ్, హరికృష్ణ, హరిదేవ్, శ్రీశైలం, రాములు ఉన్నారు.

గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని రిలే నిరాహార దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులు

కడ్తాల్, నవంబర్ 3: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని జేఏసీ నాయకులు అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని అతిపెద్ద పంచాయతీగా ఉన్న గట్టుఇప్పలపల్లిని గ్రామాన్ని, మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రానికి గట్టుఇప్పలపల్లి 16 కిలోమీటర్ల దూరంలో ఉందని, అవసరాల నిమిత్తం తలకొండపల్లికి వెళ్లడానికి అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రజలు చేస్తున్న దీక్షలను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడమేంటని ప్రశ్నించారు. మండల కేంద్రంగా ప్రకటించే వరకూ ఆందోళనలను ఆపేదిలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ శరత్‌చంద్ర, నాయకులు ఆంజనేయులుగౌడ్, వెంకటయ్య, రమేశ్, నాగయ్యగౌడ్, నర్సింహగౌడ్, చంద్రయ్య, జంగయ్య, ఈదమయ్య, రామకృష్ణ, బాలజంగయ్య, కృష్ణాజీ, బాలయ్య, లక్ష్మణ్, బీమ్లా, దేవాజీ, గోవింద్, గౌస్, పరశురాం ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరాలతో మేలు

షాబాద్‌లో ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న ప్రజలు

షాబాద్, నవంబర్ 3: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని షాబాద్ మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద షాద్‌నగర్ పట్టణానికి చెందిన బుగ్గారెడ్డి దవాఖాన వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరంలో అనురాగ్‌రెడ్డి, విజయ సుమారు 200 మంది రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ...ఉచిత వైద్యశిబిరాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్, సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ నవీన్‌రెడ్డి, నాయకులు శ్రీను, కృష్ణ, నవీన్, రామచందర్, రాజేందర్, రాములు, సతీశ్ ఉన్నారు.

తంగడిపల్లిలో..

చేవెళ్ల రూరల్, నవంబర్ 3 : చేవెళ్ల మండల పరిధి తంగడిపల్లి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాల ఆవరణలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తంగడిపల్లి, మడికట్టు, దుద్దాగు, అంతప్పగూడ తదితర గ్రామాలకు చెందిన దాదాపు వెయ్యి మందికి పైగా ప్రజలకు స్త్రీ, శిశు విభాగం, దంత, క్యాన్సర్, గుండె, చర్మ, కంటి, ఆయుర్వేదం, మూత్ర సంబంధ వ్యాధులు, మధుమేహం, చెవి, ముక్కు, గొంతు, ఎముకలు, కీళ్లు, రోగ నిర్ధారణ పరిశోధన తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తంగడిపల్లి మాజీ సర్పంచ్ లింగంపల్లి అనూషసత్తయ్య గౌడ్, సత్యసాయి సేవా సమితి వైద్యులు, సిబ్బంది, తంగడిపల్లి గ్రామ సత్యసాయి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

దళిత క్రిస్టియన్‌లను ఆదుకోవాలి

మాదన్నపేట,నవంబర్ 3: దళిత క్రిస్టియన్‌లను ఆదుకోవాలని నేషనల్ క్రిస్టియన్ బోర్డు అధ్యక్షుడు మస్కు జాన్సన్ డిమాండ్ చేశారు. ఇతర మతాల్లోకి వెళ్లిన దళితులకు ఎస్సీ హోదా వర్తిస్తుందా లేదా అనే అంశంపై విచారణ కొనసాగుతుందన్నారు. ఈ కమిటీకి మాజీ సుప్రీంకోర్టు జస్టిస్ కేజీ బాలకృష్ణన్ చైర్మన్ గా వ్యవహరిస్తుండగా ఆదివారం ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మస్కు జాన్సన్ మాట్లాడుతూ ఇటీవల మతం మారిన దళితులకు ఎస్సీ హోదా కల్పించాలని అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరినట్లు తెలిపారు. ఎస్సీ హోదా రద్దు కాకుండా చూడాలని వినతి పత్రంలో కోరినట్లు పేర్కొన్నారు. ఈ నెల 20న బోర్డు నిర్వహిస్తున్న సమావేశానికి హాజరు కావాలని కోరినట్లు వెల్లడించారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, నవంబర్ 3: ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పల్లెచెల్క తండాకు చెందిన విస్లావత్ రాజూనాయక్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రమేశ్ నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాడు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధితుడి వైద్య ఖర్చుల కోసం రూ.2.50 లక్షల ఎల్‌వోసీ చెక్కును మంజూరు చేయించారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బాధితుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎల్‌వోసీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పేదలకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అదే విధంగా ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు బాలదాస్‌నాయక్, నాయకులు నందూనాయక్, గోవర్ధన్‌నాయక్, రమేశ్‌నాయక్, లడ్డూనాయక్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యుడికి ఎల్‌వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఘనంగా గ్యారీమ్ షరీఫ్

వేడుకల్లో పాల్గొన్న ముస్లిం మైనార్టీ నాయకులు

ఆమనగల్లు, నవంబర్ 3: ఆమనగల్లు పట్టణంలో ఆదివారం గ్యారీమ్ షరీఫ్ వేడుకలను ముస్లిం మైనార్టీలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా మౌలాలి పహాడ్ దర్గా సమీపంలోని గౌసే పాక్ చిల్లా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముస్లింల మత గురువు హజ్రత్ సయ్యద్ జహీర్దున్ షా ఖాద్రీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలు గ్యారీమ్ షరీఫ్ జెండాతో ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గౌసేపాక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖలీల్ నివాసంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మదర్సా ప్రిన్సిపాల్ మౌలానా అబ్దుల్‌కరీం, మజీద్ అధ్యక్షుడు గౌస్ మైనొద్దీన్, ముస్లింలు మహమ్మద్ సిరాజ్, మహమ్మద్ హబీబ్, సయ్యద్ అఫ్రిదీ, సయ్యద్ ఇర్ఫాన్, మహబూబ్, అహ్మద్, అక్బర్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దోనాదుల కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కడ్తాల్, నవంబర్ 3: తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన చెన్నమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. ఈ విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్ అందించిన రూ.3 వేలను వారికి అందజేశారు. పరామర్శించిన వారిలో పాండు, నర్సింహ, విజయ్‌కుమార్, కృష్ణయ్య, జంగయ్య, రమేశ్, నర్సింహ, శంకరయ్య, లక్ష్మయ్య, సాలయ్య పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి

జంగయ్య (ఫైల్)

నందిగామ, నవంబర్ 3: చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి చెందిన ఘటన నందిగామ మండలం జంగోనిగూడ గ్రామంలో ఆదివారం వెలుగు చూసింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం జంగోనిగూడ గ్రామానికి చెందిన జంగ జంగయ్య(42) చేపలు పట్టేందుకు శనివారం సాయంత్రం నర్సప్పగూడ అక్కమ్మ చెరువులోకి వెళ్లి చెరువులో పడి మృతి చెందాడు. ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతదేహాన్ని చెరువులో నుంచి బయటకు తీశారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా సదర్ ఉత్సవాలు

మొయినాబాద్, నవంబర్ 3 : మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో యాదవ సంఘం నాయకులు సోమ జ్ఞానేశ్వర్, దుర్గం అంజి యాదవ్, సోమ రాజుయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సదర్ ఉత్సవాలను శనివారం రాత్రి నిర్వహించారు. సదరులో దున్నపోతులను తీసుకొచ్చి వాటిని అలంకరించి ప్రధాన వీధుల్లో ఊరేగించారు. వివిధ గ్రామాల నుంచి యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా దున్నపోతులతో విన్యాసాలు చేయించారు. కార్యక్రమంలో యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు యాదగిరియాదవ్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు రాజు, యాదవ సంఘం నాయకులు సుందరయ్యయాదవ్, నర్సింహయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, జంగయ్యయాదవ్, శ్రీశైలంయాదవ్, గోపాల్ యాదవ్, భిక్షపతియాదవ్, రాజేశ్ యాదవ్, కృష్ణయాదవ్, మల్లేశ్‌యాదవ్, రాజుయాదవ్, రమేశ్‌యాదవ్, శేఖర్‌యాదవ్, విజయ్‌యాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మహేందర్‌యాదవ్, అంజియాదవ్, మల్లేశ్‌యాదవ్, విశ్వకర్మ సంఘం మండల ప్రచార కార్యదర్శి శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

మొయినాబాద్‌లోని సురంగల్ గ్రామంలో సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న యాదవ సంఘం నాయకులు

బీటీ రోడ్డు పనుల్లో జాప్యం

రూ. 84.5 కోట్ల నిధులు మంజూరు
అసంపూర్తిగా రోడ్డు పనులు
ఇబ్బందుల్లో స్థానికులు

మట్టి తేలి అసంపూర్తిగా ఉన్న మీర్‌ఖాన్‌పేట్ రోడ్డు

కందుకూరు, నవంబర్ 3 : అసంపూర్తి రోడ్డు పనులతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫార్మాసిటీ రోడ్డును ప్రారంభించింది.. కానీ రోడ్డును పూర్తి చేయడంలో జాప్యం చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీంతో ప్రజలకు సమస్యలు తప్పడం లేదు. మట్టి రోడ్డు వెంట వెళ్లడానికి పడరాని పాట్లు పడుతున్నారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా మట్టిని తీసి వదిలేశారు. మండల పరిధిలోని బేగరికంచె గ్రామ పరిధి వావిళ్లకుంట తండా, ఫార్మా రోడ్డు నుంచి మీర్‌ఖాన్‌పేట్ గ్రామం మీదుగా యాచారం మండల కేంద్రానికి 13 కిలోమీటర్ల రోడ్డు విస్తరణకు బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. బీటీరోడ్డు నిర్మాణానికి రూ. 84.5 కోట్ల నిధులను మంజూరు చేసింది. నిర్మాణ పనులను ప్రారంభించారు. కేవలం యాచారం మండలం నందివనపర్తి, మీర్‌ఖాన్‌పేట్ గ్రామాల్లో మాత్రమే 2 కిలోమీటర్ల సీసీ, బీటీ రోడ్డును వేశారు. ఫార్మా రహదారి మీర్‌ఖాన్‌పేట్ గ్రామానికి సమీపం వరకు కొంత దూరం బీటీని నిర్మించారు. అక్కడి నుంచి గ్రామం వరకు మట్టిని తవ్వి వదిలేశారు. గ్రామం దాటిన తర్వాత నజ్జీక్ సింగారం, మధ్యలో తవ్వకాలు జరిపి మట్టి పనులు చేసి మమ అనిపించారు. దీంతో వాహన దారులతో పాటు వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మట్టి పోసి వదిలేయడంతో గోతులు ఏర్పడి రవాణా సౌకర్యానికి ఆటంకం కలుగుతున్నది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డును పూర్తి చేయాలి

తక్షణమే బీటీ వేసి రోడ్డు పనులను పూర్తి చేయాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషి వల్లనే బీటీ రోడ్డు పనులకు నిధులు మంజూరయ్యాయి. తండా నుంచి గ్రామం మీదుగా నాగార్జునసాగర్ రహదారి యాచారం మండల కేంద్రం వరకు బీటీ పనులను పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలి. అధికారులు చొరవ తీసుకోవాలి.

–జ్యోతి , మాజీ సర్పంచ్, మీర్‌ఖాన్‌పేట్

చొరవ తీసుకోవాలి

వావిళ్ల కుంట తండా నుంచి మీర్‌ఖాన్‌పేట్ గ్రామం మీదుగా యాచారం మండల కేంద్రం వరకు వెళ్లడానికి రహదారి నిర్మాణానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిధులను మంజూరు చేశారు. ప్రభుత్వం మారిన వెంటనే అసంపూర్తి రోడ్డును ప్రభుత్వం విస్మరించింది. దీంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తక్షణమే రోడ్డును పూర్తి చేయాలి.అధికారులు చొరవ తీసుకోవాలి.

–ఇందిరమ్మ, మాజీ సర్పంచ్ అన్నోజిగూడ

పడకేసిన పారిశుధ్యం

బడంగ్‌పేట, నవంబర్3: పారిశుధ్యం పడకేసింది. మురుగు రోడ్ల పై పరుగులు పెడుతున్నది. దీంతో దోమలు, పందులకు నిలయాలుగా మారాయి. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ గాయత్రీనగర్‌లో ప్రధాన రహదారుల వెంట చెత్త పేరుకుపోయింది. ఇండ్లలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను రోడ్లపైనే పడేశారు. దీంతో చెత్త డంపింగ్ యార్డుగా మారింది. మురుగు నీరు రోడ్ల పారడంతో దుర్గంధం వెదజల్లుతుందని కాలనీవాసులు మండిపడుతున్నారు. అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎవరూ పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. పారిశుధ్యం లోపించడంతో దోమల బెడద పెరిగిందని చెబుతున్నారు. అధికారులు స్పందించి పారిశుధ్యం పై దృష్టి సారించాలని కోరుతున్నారు.

జిల్లెలగూడ గాయత్రీనగర్ ప్రధాన రహదారిపై పేరుకుపోయిన చెత్త

అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును కలిసిన బీఆర్ఎస్ మండల, గ్రామాధ్యక్షుడు పరమేశ్, రామకృష్ణ, నాయకులు

హామీల అమల్లో సర్కార్ విఫలం

మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

కడ్తాల్, నవంబర్ 3: ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నదని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రానికి వచ్చిన ఆయనను, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పరమేశ్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, ఉద్యోగులతోపాటు ఏ వర్గానికి న్యాయం జరుగడంలేదని ఆరోపించారు. పింఛన్ రూ.4వేలు, కల్యాణలక్ష్మి తులం బంగారం, మహిళలకు రూ.2,500, రైతుభరోసా ఎకరాకు రూ.7,500, రుణమాఫీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కడ్తాల్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు మహేశ్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు నర్సింహ, నాయకులు సీహెచ్ మహేశ్, హెచ్ ఆర్.మహేశ్, వెంకటేశ్, శ్రీనూనాయక్, శ్రీకాంత్, శ్రీను పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

కడ్తాల్, నవంబర్ 3: నియోజకవర్గంలోని ప్రజలకు సేవలు అందించడమే రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ అధినేత, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాధాకృష్ణ ట్రస్ట్ తరుపున మండలంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. రాధాకృష్ణ ట్రస్ట్ 4వ వార్షికోత్సవ సభను సోమవారం కడ్తాల్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వార్షికోత్సవ మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజని, మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్, విజితారెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

కార్తిక మాసం సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పూజలు చేసి మొక్కలు చెల్లించారు.

- చేవెళ్ల టౌన్, నవంబర్ 3

వంతెన నిర్మాణ పనులు పునఃప్రారంభం

పనులను పరిశీలిస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్, నవంబర్ 3 : మూసీ నదిపై నిర్మించతలపెట్టిన వంతెన నిర్మాణ పనులు ఆగిపోయి పునఃప్రారంభం అయ్యాయి. దీంతో చిన్నమంగళారం గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. మొయినాబాద్ మండల పరిధిలోని చిన్నమంగళారం, శంకర్‌పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామాల మధ్య ఉన్న మూసీ నది ప్రవహిస్తూ ఉంటుంది. వర్షాకాలం వచ్చినప్పుడు మూసీ నది ప్రవాహం వలన రెండు మండలాల ప్రజల ప్రయాణ రాకపోకలు పూర్తిగా నిలిచిపోతాయి. గత ప్రభుత్వ హయాంలో వంతెన నిర్మాణం కోసం రూ.4కోట్లు మంజూరు చేసింది. పనులు ప్రారంభించి వంతెనకు కావాల్సిన పిల్లర్లు కూడా పూర్తి చేసింది. అంతలో ప్రభుత్వం మారడంతో వంతెన పనులు నిలిచిపోయాయి. పనులు పునఃప్రారంభించడంతో గ్రామస్తులు వంతెన వద్దకు వెళ్లి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ రాములు, ఆంజనేయులు గౌడ్, యాదయ్య, నియాజుద్దీన్, మోహన్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, నరేశ్, వెంకటేశ్, గోపాల్, రాజు, నర్సింహులు, శివశంకర్, సురేశ్, మల్లేశ్, నవీన్ గౌడ్, అనీల్‌కుమార్, కృష్ణ, నర్సింహులు, నాగేశ్, భూషణం ఉన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

ప్రొద్దటూరుఅవగాహన కల్పిస్తున్న జెండర్ కమిటీ సభ్యులు

చేవెళ్ల రూరల్, నవంబర్ 3 : ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జెండర్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శంకర్‌పల్లి మండల పరిధి ప్రొద్దటూరు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. పూర్వం ప్లాస్టిక్ వాడకుండా సంచులు వాడేవారని అప్పటి వారసత్వాన్ని, విధానాలను ప్రస్తుతం అనుసరించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ సభ్యులు నాగమణి, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, జెండర్ కమిటీ సభ్యులు నాని భానూ ప్రసాద్, భాగ్యమ్మ, శిరీష, మానస, నందిని, రేఖ, చందన, కార్తిక్, సతీష్, జస్వంత్, పవన్ సిద్ధూ, రోహిత్, సంజన, రాధ, మధుప్రియ పాల్గొన్నారు.